# A పెద్దలకు మాత్రమే

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
మొదటి పేజీ
చదువుతున్నారు

డాక్టర్ పమరశీలరావ్ డిస్పెన్సరీ ఆ రోజు కూడా చాలా రద్దీగానే ఉంది. సాయంత్రం ఆరు గంటల నుండి కన్సల్టేషన్లు ప్రారంభమయ్యేల డిస్పెన్సరీలో ఓ గంట ముందుమంచే

జనాలు వచ్చి కూర్చుంటారు. ఆయన స్పెషాలిటీ సైక్యాట్రీ. అంటే మానసిక జబ్బులకు సంబంధించిన పేషంట్లకి

ట్రీట్‌మెంట్ ఇస్తారన్నమాట డాక్టర్ పమరశీలరావ్.

ప్రేమించిన పిల్ల మోసం చేసిందని పిచ్చెక్కిన కేసులూ, డిగ్రీ పరీక్ష

ఫస్ట్‌క్లాసులో పాసవుతాననుకుంటే థర్డ్ క్లాసులో పాసయినట్టు పేపర్లో చూడ్డంతోనే గట్టిగా నవ్వడం మొదలుపెట్టి అలా నవ్వుతూనే ఉంటే అది గ్రహించిన అతని పేరెంట్స్ ఆ

అబ్బాయిని తీసుకొచ్చి పమరశీలరావ్‌కి అప్పగిస్తే ఓ ఆ రోజులు ట్రీట్‌మెంట్ ఇచ్చి అతనలా నవ్వకుండా చేసిన ఘనత

దక్కించిన లాంటివే డాక్టర్ పమరశీలరావ్ కేసులు.

ఈ మధ్యే ఓ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కామేశం అనే

అతన్ని ఓవర్‌లుక్‌చేసి ముఖ్యమంత్రి కులానికి చెందిన మరొకతనికి వైస్ ఛాన్సలర్ పదవినిస్తే, అది తెల్సిన ప్రొఫెసర్ కామేశం నేరుగా వెళ్ళి వైస్

ఛాన్సలర్ ఆఫీసులో ఉన్న ఫర్నిచరంతా విరగ్గొడితే, ఆయన్ని తీసుకొచ్చి డాక్టర్

పమరశీలరావ్‌కి దగ్గరచేర్పించారు అతని స్టూడెంట్స్. అతన్ని ఓ పదిరోజులపాటు

ఇన్‌పేషంట్‌గా ఉంచుకున్న తర్వాతే ప్రొఫెసర్ కామేశం తిరిగి మామూలు మనిషయ్యాడు.

ఫిలాసఫీలో డాక్టరేట్ ఉన్న ప్రొఫెసర్ కామేశం ఇప్పుడు క్లాస్‌రూంలో నిజమైన ఫిలాసఫీ

చెబుతున్నాడట. "జీవితమంతా మిధ్య. మనమేదో అవుదామనుకుంటాం. కానీ

మరింకేదో అయిపోతుంది. అయినా మన చేతిలో ఏముంది? అంతా ఆ ముఖ్యమంత్రి చేతిలోనే ఉంది" అని

నాలుక్కరుచుకొని "అంతా ఆ పైవాడి చేతిలో ఉంది" అనే వాడట క్లాస్ రూంలో.

అంతా ఇలాంటి కేసులే పమరశీలరావ్ జీవితంలో.

అయితే ఈ మధ్య... ...

ఓ రోజు పమరశీలరావ్ ఓ

పేషంట్‌ని పరీక్ష చేస్తున్నాడు. ఆయన సాధారణంగా ఒక్కొక్క పేషంట్‌ని కనీసం అరగంట సేపయినా పరీక్ష

చేస్తాడు. మెంటల్ కేసులు కదా. తొందరపడి డయాగ్నోయిజ్ చేస్తే మొదటికే మోసమొస్తుందని అతనికి

బాగా తెలుసు అప్పుడు బయట మరో ముగ్గురు పేషంట్లు కూర్చొన్నారు. వారి

వెంట మరో ముగ్గురు అటెండెంట్స్ కూడా ఉన్నారు.

ఇంతలోకి ఓ "నడివయస్కుడు" పరిగెత్తుకుంటూ వచ్చి డాక్టర్‌గారితో

ఏదో మాట్లాడబోయాడు. అంతలో డాక్టర్ పమరశీలరావ్ "కాంపౌండర్ ఎవ్వ

రతను? నేరుగా నా రూంలోకొచ్చాడు" అనరచాడు చిరాగ్గా.

వెంటనే కాంపౌండర్ అతన్ని బయటికి గెంటబోయాడు. అయితే

---

చిన్నవాళ్లు చదవ కూడదని మీకు అనిపిస్తే ఇక్కడే చదివేసి ఈ నాలుగు పేజీలు మార్జిన్ నుంచి వేరు చేసి భద్రంగా వుంచుకోండి. పాఠకుల కోరికపై వారానికో సెంటర్ సెన్సేషన్ అందించాలని నిర్ణయించుకున్నాము. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా పెద్దలకు మాత్రమే ప్రత్యేకంగా రాయించి ప్రచురించే కథలు ఇవి.

## నూకల సీతారామరావ్

# వెయిటింగ్

సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ 'సెంటర్ సెన్సేషన్'. ఈ కథ నాలుగు పేజీలు కలిపి లాగితే చక్కా వూడి వచ్చేస్తాయి. వాటిని సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైలు చేసుకోవచ్చు.


సెంటర్ సెన్సేషన్
ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చూస్తున్నారు

అతను "సారీసార్, ఇంకా ఎంతమంది పేషంట్లు ఉన్నారు" అడిగాడు.


దానికి సమాధానంగా కాంపౌండర్ "ముగ్గురు" అనడంతో అతను గబగబ బయటకెళ్ళిపోయాడు "గుడ్, గుడ్" అనుకుంటూ.

అయితే డాక్టర్ సమరశీలరావ్ ఆ ముగ్గురు పేషంట్స్‌ని చూసి, అలా వచ్చిన వ్యక్తికోసం చూశాడు. అతనప్పుడక్కడ లేదు.

పెట్టుకుంటే అనుమానం, నవ్వితే చచ్చేట్టు చావగొడతాట్ట. అయితే ఓ రోజు ఆ మహామభావుడు ఇంటికొస్తుంటే ఆవీధి పోస్ట్‌మాన్ తనింట్లోంచి బయటికొస్తూ ఉండటంచూసి అనుమానంతో పిచ్చిగా పరిగెత్తి పెళ్ళాన్ని కొట్టబోయాట్ట. అయితే అప్పుడతని భార్య

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ, మూడవ పేజీ చదువుతున్నారు



మరోసారి ఓ రెండ్రోజుల తర్వాత...

...

డాక్టర్ సమరశీలరావ్ ఓ పెక్యూలియర్ మెంటల్ పేషంట్ని పరీక్ష చేస్తున్నాడు. ఆ పేషంట్‌కి పెళ్ళామంటే ఎంతో ప్రేమ. అంతకుమించిన అనుమాన ముండటంతో చిక్కులు ప్రారంభమయ్యాయి.

'తలదువ్వుకుంటే అనుమానం, పూలు'

"బయట" ఉందట. అందుకోసమని ఓ ఈత చాపేసుకొని వరండాలో కూర్చొమంది. ఈ పరిస్థితిని చూసిన ఆ మహానుభావుడు "అయ్యబాబోయ్! ఈ మూడ్రోజులు కూడా మడికట్టు కోలేదా?" అని వాపోతూ పిచ్చిగా అరుచుకుంటూ రోడ్డునపడి అటు ప్రక్కగా వస్తున్న మరో పోస్ట్‌మాన్‌ని చితకబాదితే అతన్ని చుట్టు ప్రక్కలవాళ్ళు పట్టుకొచ్చి సమరశీలరావ్‌కి అప్పగిస్తే అతన్ని కుశల ప్రశ్నలడుగుతున్నాడు డాక్టర్.

అప్పుడే వచ్చాడా "వడివ యమ్కుడు" మరోసారి కన్సల్టేషన్ రూంలోకి వస్తూనే "ఇంకా ఎంతమంది పేషంట్లు ఉన్నారు" అనడిగాడు.

మరోసారి డాక్టర్ సమరశీలరావ్ ఇంగుతిన్నాడు.

"కాంపౌండర్" అంటూ పెద్దగా అరిచాడు. కాంపౌండర్ ఆటుగా వచ్చి "ఏమయ్యా! అపాయింట్ మెంట్ లేకుండా ఇలా..." అని ఇంకేదో అనేలోపే అతను "ఇంకా ఎంతమంది పేషంట్లు ఉన్నారు" అనడిగాడు. దానికి సమాధానంగా "ఆరుగురు" అన్నాడు కాంపౌండర్ బయటున్న వాళ్ళని లెక్కబెట్టు. "దట్స్ రియల్లీ గుడ్" అనుకుంటూ అతను గబగబా బయటకెళ్ళి పోయాడు, కాంపౌండర్ వంకా సమరశీలరావ్ వంకా అయినా చూడకుండా ఎంతో సంతోషంగా.

ఈసారి కాంపౌండర్, డాక్టర్ ఇద్దరూ ఆశ్చర్యపోయారు ఈ పెక్యూలియర్ టైప్ మెంటల్ కేసుని చూసి.

మరో మూడ్రోజుల తర్వాత...

డాక్టర్ సమరశీలరావ్ పేషంట్‌ని పరీక్ష చేస్తున్నాడు. ఇదొక టక్కరి పెళ్ళాం చిక్కని మొగుడు కేసు. మొగుడెంత సేపూ, ఆఫీసుపనిలో బిజీగా రాత్రుళ్ళు లేటుగా వుంటూ పగలు ముందుగానూ ఇల్లొదిలి వెళ్ళేవాడట. ఓరోజు అనుకోకుండా తొందరగా ఇంటికెళ్తే ఇంటి గుమ్మానికి తాళం ఉంది. అయితే లోపల ఎవరివో మాటలు వస్తుదు. ఒక గొంతు తన భార్యదని గుర్తించాడతను. ఏదో గుసగుసలాడ్తోంది తనభార్య. ప్రక్కనెవరిదో మగవాడ్డి.

గొంతు విన్న ఆ ఆఫీసు పురుగు గొల్లుమంటూ రోడ్డున పడ్డాట్ట. అలా పడ్డ ఆ.ఆ పురుగు తిరిగితిరిగి డాక్టర్ సమరశీలరావ్ డిస్పెన్సరీ చేరాడు.

డాక్టర్ సమరశీలరావ్ ప్రశ్నలడుగుతున్నప్పుడే వచ్చాడా "వడివ యమ్కుడు" మరోసారి దూసుకుంటూ. వస్తూనే "ఈ సారెంత మంది వెయిటింగ్?" అన్నాడు. దానికి జవాబుగా కాంపౌండర్ "ఈసారి ఎనిమిది మంది వెయిటింగ్" అన్నాడు చిరాగ్గా, బయట కూర్చున్న పేషంట్లని లెక్కపెట్టి.

డాక్టర్ సమరశీలరావ్‌కి "వడివ యమ్కుడి" ధోరణే మాత్రం అర్ధంకాక అతన్నీ సారి నిలదీసి అడుగుదామనేలోపే అతను "వెరీ వెరీ గుడ్" అనుకుంటూ బయటకెళ్ళి పోయాడు.

ఇక డాక్టర్ సమరశీలరావ్ సహనం చచ్చిపోయింది. వెంటనే కాంపౌండర్ ని గట్టిగా అరిచాడు. కాంపౌండర్ రాగానే "వెళ్ళు, అతన్ని అనుసరించు అతనెక్కడికెళ్తున్నది ఆరాతియ్యి. ఈ కేసు మొత్తం వివరాలు నాకు కావాలి" అనరచాడు.

వెంటనే కాంపౌండర్ ఆ "వడివ యమ్కుడ్ని" అనుసరించడానికి బయటకురికాడు.

డాక్టర్ తన పనిలో నిమగ్నమైపోయాడు.

దాదాపు మూడు గంటలైనా కాంపౌండర్ ఇంకారాలేదు. దాంతో డాక్టర్ సమరశీలరావ్‌కి కొంచెం

# సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ నాల్గవ పేజీ చదువుతున్నారు ఈ పేజీ అయిపోగానే మాగ్‌జైన్ నుంచి పేజీలు తొలగించి మీ సెంటర్ సెన్సేషన్ కలెక్షన్ ఫైలులో వేసుకోండి.

యాంక్సయిటీ పెరిగింది. పేషంట్లు అందరూ వెళ్ళిపోయి దాదాపు గంటైనా కాంపౌండర్ ఆచూకీయే లేకపోవటంతో డాక్టర్‌కి కంగారెక్కువైపోయింది.

అయినా మరో గంట అలాగే ఎదురుచూస్తూ కూర్చున్నాడు తన డిస్పెన్సరీలో.

అప్పుడు సమయం దాదాపు పదకొండు కావస్తోంది. రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది. గుడ్డిదీపాలల్లో రోడ్డు మరింత బోసిగా కనబడ్తోంది.

ఇంతలో కాంపౌండర్ వచ్చాడు. రావడంతోనే డాక్టర్ సమరశీలరావ్ అడిగాడతన్ని "ఇంతకీ ఎవడు వాడు. ఎక్కడికెళ్ళాడు తెల్సుకున్నావా?" అని.

"ఓ" అన్నాడు కాంపౌండర్ ఆనందంగా జేమ్స్‌బాండ్ ఫోజు పెట్టి.

"చెప్పు" అన్నాడు డాక్టర్.

అతను నేరుగా మీ ఇంట్లో కెళ్ళాడు సార్... అనన్న మాటలు విన్న డాక్టర్ సమరశీలరావ్ పెద్దగా నవ్వాడు. ఇంకా నవ్వాడు. మరో గంట వరకూ నవ్వుతూనే ఉన్నాడు.

* * *

ఆ మర్నాడు డాక్టర్ సమరశీలరావ్ కాంపౌండర్ మరో పేరు బడ్డ సైక్రియాటిస్ట్‌తో అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు సమరశీలరావ్‌ని చూపిద్దామని. ఫోన్లోంచి అవతలి కంఠం చెప్పింది "మీ నెంబర్ ఎనిమిది" అని.

వచ్చేవారం

మరో సెంటర్ సెన్సేషన్*